www.asthram.com RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

మంగళవారం
12 ఆగస్టు 2025
హైదరాబాద్

సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-


## తగ్గిన బంగారం ధరలు



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయి లో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పది గ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. ఈ క్రమంలోనే.. బంగారం ధరలు తాజాగా తగ్గాయి.. ఆగస్టు 11 సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం ధర పది గ్రాములపై రూ.760 మేర ధర తగ్గింది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.760 మేర ధర తగ్గి.. రూ.1,02,280 గా ఉంది..22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 మేర ధర తగ్గి.. రూ.93,750 కి చేరుకుంది.వెండి కిలో ధర రూ.1,17000 లుగా ఉంది.



## ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్.. ఎవరీ అదాసో కపేసా?

- ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది
- ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు
- కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పీజీ బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం



## 6 గ్యారంటీలతో దిగజారిన ఆర్థిక వ్యవస్థ

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది
### రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది
### కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది

హైదరాబాద్


తెలంగాణ అభివృద్ధిలో తీవ్రమైన క్షీణత కనిపిస్తోంది. ఇదంతా చూడాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు అని తాజా కాగ్ నివేదిక అందుకు అద్దం పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం, చేతికానితనం కారణంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో తెలంగాణ ఆదాయం బాగా తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడైందన్నారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 6 గ్యారంటీలను ఇచ్చింది. కానీ అదే హామీలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. ఆర్థిక రంగానికి హామీలే తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. తెలంగాణ ప్రభుత్వ ఆదాయం తగ్గుముఖం పడుతోంది, మరోవైపు అప్పులు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇది రాకెట్ శాస్త్రం మాత్రం కాదు. అందరికి అర్థమయ్యే లెక్కలు, వివరాలే. కాంగ్రెస్ నేతల అనుభవ లేమి, పాలనా వైఫల్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పతనం అవుతోంది..కాంగ్రెస్ ప్రభుత్వం ?2,738 కోట్లు మిగులు - మిగతా3లో

## మహిళా మార్ట్.. బిజినెస్ భేష్!

- మార్కెటింగ్‌తో పాటు ఉపాధి.. ఆదాయం
- ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఊతం ఇస్తున్న వేదిక
- నాణ్యమైన ఉత్పత్తులతో రెండు నెలల్లో లాభాల బాట
- రాష్ట్రంలోనే తొలి మహిళా మార్ట్ ఖమ్మంలో ఏర్పాటు




ఖమ్మం:
స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన నాణ్యమైన ఉత్పత్తుల అమ్మకానికి ఖమ్మంలోని మహిళామార్ట్ వేదికగా నిలుస్తోంది. ఏళ్లుగా సభ్యులు ఉత్పత్తులను తయారుచేస్తున్నా.. సరైన మార్కెటింగ్ లేక నష్టపోయారు. వివిధ ప్రాంతాల్లో స్టాళ్లు ఏర్పాటుచేసినా ప్రదర్శనకే పరిమితమయ్యారు. కానీ కార్పొరేట్ తరహాలో ఖమ్మంలో మహిళా మార్ట్ ఏర్పాటవడంతో వారి కష్టాలు తీరాయి. జిల్లాలోని అన్ని స్వయంసహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులను ఒకే చోట విక్రయించేలా ఈ మార్ట్‌ను తీర్చిదిద్దారు. రాష్ట్రంలో ఈ తరహా మార్ట్ ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి. ఈ ఏడాది మే 28న ఈ మార్ట్ మొదలుకాగా.. రెండు నెలల్లోనే వ్యాపారం దాదాపు రూ.17 లక్షలు దాటింది. దీని ద్వారా ఆరు ఎస్‌హెచ్‌జీల సభ్యులకు ఉపాధి లభించడమే కాక మిగతా సంఘాల సభ్యులు తయారుచేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సులువవుతోంది. జిల్లాలోని ఎస్‌హెచ్‌జీల సభ్యులు గ్రామీణ ప్రాంతా ల్లో లభ్యమయ్యే ముడిసరుకుతో ఉత్పత్తులను తయా రు చేస్తుండగా - మిగతా3లో



## పిల్లికి ఇంటి ధృవీకరణ పత్రం?

- నవ్వులు పూయిస్తున్న దరఖాస్తు!
- రోహ్తాస్ జిల్లాలో 'క్యాట్ కుమార్' అనే పేరుతో ఒక పిల్లికి నివాస ధృవీకరణ పత్రం సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేయడం సంచలనం
- దరఖాస్తులో పిల్లి ఫోటో, ఇమెయిల్, ఫోన్ నంబర్ వివరాలు సైతం వెల్లడి
- త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వివాదం నెలకొన్నది

## భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

- తెలంగాణకు అలర్ట్.. 17 జిల్లాల్లో 13 నుంచి భారీ వానలు
- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం





## 2024-25 ఆర్థిక సంవత్సరంలో.. 2.17 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు గుర్తింపు

- ఇందులో 1.17 లక్షలకుపైగా కొత్త రూ.500 నకిలీ నోట్లు
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2.23 లక్షలకుపైగా నకిలీ నోట్లు
- ఆర్బీఐ చట్టం 1934లోని సెక్షన్ 25 ప్రకారం కొత్త భద్రతా ఫీచర్లు, కొత్త డిజైన్లు ప్రవేశపెట్టేందుకు చర్యలు

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి






- సీఎం రేవంత్‌రెడ్డితో మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ.. కీలక అంశాలపై చర్చ
- ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం
- ఈ సమావేశంలో మెజారిటీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి
- ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం

హైదరాబాద్:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ ముగిసింది. గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ నేతల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై - మిగతా3లో

## స్పష్టమైన ఓటర్ల జాబితాను డిమాండ్ చేస్తున్నా

- కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజక వర్గంలో సర్వే నిర్వహించగా.. దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయి
- ఈ నిజం దేశం ముందున్నా .. ఎన్నికల సంఘం మాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉంది



## దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- పార్టీ విలీనంపై కేసీఆర్ అత్యవసర సమావేశం..!
- బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు
- అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో సమావేశం
- ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై చర్చించారు
- అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు



సంగారెడ్డి
ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావే శాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమా ర్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే - మిగతా3లో

# శ్రీగిరిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లుకు శంకుస్థాపన

**సిద్దిపేట జిల్లా.** గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆమీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ భరోసా పథకం కింద నిరుపేదలకు ఇల్లు నిర్మించుటకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని అప్పుడు ఇందిరాగాంధీ హయాంలో నిర్మించిన ఇండ్లు ఇప్పటివరకు కూడా చెక్కుచెరకుండా ఉన్నాయని ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా నాణ్యతగా ఇండ్లు నిర్మించాలని అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ కట్టిస్తామని చెప్పి పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుపేదలను పట్టించుకోలేదని పది సంవత్సరాల నిరుపేదల కల కాంగ్రెస్ ప్రభుత్వం లో నెరవేరిందని వారు అన్నారు. నిరుపేదలు మన గ్రామంలో ఎవరో అయినా ఉన్న గుర్తించి రాజకీయాలకు అతీతంగా నిర్మిస్తామని వారు అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీగిరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంటూర్ కుమార్, చిమ్మిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు



దాసరి వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొట్ట కర్ణాకర్, చేబర్తి వెంకటేష్, దాసరి బాలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్ట రాజు, చిన్న మల్లేష్, రాయపోలు ఎల్లం గౌడ్, తిమ్మక్క పల్లి శ్రీనివాస్ గౌడ్, చెక్కల నరేష్,రీప్పల మోహన్, పెద్దొల్ల నరసయ్య, మరియు ఇతర నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన. ప్రతాప్ రెడ్డీ

ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న 43 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది గతంలోని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గరిష్ట మొత్తంలో మంజూరు చేయడం జరిగింది అన్నారు కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులలో తక్కువగా డబ్బులను మంజూరు చేయడం దారుణంగా ఉందన్నారు కాంగ్రెస్ అంటేనే కోతల ప్రభుత్వం అన్నారు పేద ప్రజల పట్ల ఆలోచించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను పెంచాలని వంటే ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో ప్రతి 15 రోజులకు ఒకసారి దాదాపు 40 నుండి 50 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే సేవలకు నిలయమన్నారు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ప్రజలకు ఒక భరోసా నమ్మకమన్నారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవినీతి లేకుండా ప్రతి గడపకు అవినీతి లేకున్నా సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం హయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా 24 గంటలు వచ్చేది కరెంటు కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు వృద్ధులకు ఒంటరి మహిళలకు వితంతువులకు ఆసరా పెన్షన్లు వికలాంగులకు పెన్షన్లు సకాలంలో రైతుబంధు సొమ్మును జమ చేయడం రైతుల పండించిన ధాన్యాలకు గిట్టుబాటు ధరలను కల్పించడం రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను ఎరువులను సరఫరా చేయడం లాంటి అనేక రకాల సంక్షేమ ఫలాలను భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్



ప్రభుత్వం అందించిందన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో 1100కు పైగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు హాస్టల్ వసతులను కల్పించి కార్పొరేట్ స్థాయి మాదిరిగా గురుకుల పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు అంతేకాకుండా గత కేసీఆర్ ప్రభుత్వం గ్రామాలు పరిశుభ్ర గ్రామాలుగా మారాయని తెలిపారు ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డ్ నిర్మాణం గ్రేవీ యార్డు నిర్మాణం తడి చెత్త పొడి చెత్త సేకరణకు ట్రాక్టర్లు ఇవ్వడంతో పాటు గ్రామాలలో ఎక్కడ కూడా చెత్త లేకుండా చెత్త రహిత గ్రామాలుగా పరిశుభ్ర గ్రామాలుగా ఆరోగ్య గ్రామాలుగా మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తూ పూటకో మాట మాట్లాడటం కమిషన్ నోటీసుల పేరిటం కాళేశ్వరం పేరిట ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడం చేతకాక పూటకో మాట మాట్లాడుతూ డైవర్షన్ రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ మంత్రులు ముఖ్యమంత్రి రాజకీయ లబ్ధి పొందుతున్నారని మండిపడ్డారు కానీ నేడు కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ బీసీలకు మోసం చేస్తున్నారని తెలిపారు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మడిపడ్డారు కాంగ్రెస్ బిజెపి రెండు ఒక్కటై తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటూ ఆంధ్రా నాయకులకు వత్తాసు పలుకుతూ ఢిల్లీకి మూటలు మోస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధినీ సంక్షేమాన్నిగాలికి వదిలేశారని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఇచ్చింది గుండు సున్నా 0 అని తెలిపారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ ఆత్మ కమిటీ గజ్వేల్ డివిజన్ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ కౌన్సిలర్ లు, గోపాల్ రెడ్డి, బబ్బురి రజిత,మరికంటి కనకయ్య, గంగిశెట్టి రవీందర్, అ పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేష్, విష్ణువర్ధన్ రెడ్డి,అహ్మద్,నరేష్, రిప్పల స్వామి, మధుసూదన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితరులున్నారు

# నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం

**తేదీ: 11-ఆగష్టు-2025** కుకునూరు పల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారస్తులను వివిధ సంఘాల నాయకులను ప్రజా ప్రతినిధులను అభినందించారు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మార్వాడి సంఘం, మేస్త్రి సంఘం, రజక సంఘం చికెన్ సెంటర్ అసోసియేషన్ క్లాత్ అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్, టింబర్ డిపో అసోసియేషన్, ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్, అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను మాజీ సర్పంచ్ నరేందర్ లను అభినందించి సన్మానించారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాజీవ్ రహదారి ఎంట్రీ, ఎగ్జిట్, ముఖ్యమైన చౌరస్తాలలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు, నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, నేరాలను నియంత్రించడంలో మరియు





నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నేరస్తుడు నేరం చెయ్యలేను అని చెప్పినా సీసీ కెమెరాలు చూపించినచో తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఉండి పనిచేయని సిసి కెమెరాలు విషయంలో మరియు నూతన సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి ఆవరణలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియోట్యాగింగ్ ద్వారా సిద్దిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసే తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఒక కెమెరా రోడ్డు వైపు పెట్టుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు ఎన్నో లక్షల డబ్బులు ఖర్చు పెట్టి షాపులు పెడతారు 20 నుండి 30 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగినా దొంగతనం జరిగిన నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, మరియు వివిధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కొండపాక మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక్ష శ్రీనివాస్ రెడ్డి, ప్రజలు ప్రజా ప్రతినిధులు మహిళలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

## సీఎంఆర్ఎఫ్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలి...

రిప్పల స్వామి ముదిరాజ్ భారస పార్టీ నాయకులు. .



సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి రిప్పల స్వామి అన్నారు కెసిఆర్ గారి నాయకత్వంలో హరీష్ చొరవతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సిఎంఆర్ఎఫ్ పథకం అందరికి ఉపయోగపడుతుంది గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు సూచనతో తెలంగాణ రాష్ట్ర మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి చొరవతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఏదైనా అనారోగ్య బారినపడి ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు ఖర్చు పెట్టుకుని వైద్యరే యించుకున్నట్లయితే వారిని ఆర్థికంగా ఆదుకొని నిలబెట్టడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర గాజ్వేల్ ప్రభుదాస్ మరియు సంపత్ చెక్ ను రిప్పల స్వామి ప్రతాపరెడ్డి చేతులమీదిగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రంజిత్ రెడ్డి ఎండి హైమద్ మరియు ఇతరులుపాలుగోన్నారు..

## చలి జ్వరం తో బాధపడుతున్న వీధి చిరు వ్యాపారి వృధ మహిళను ఆసుపత్రి లో చేర్చిన యువకులు

**జనగామ,ఆగస్టు 11 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్డు పై ఆకు కూరలు అమ్ముకేనే గాలమ్మా అనే ఒంటరి వృధ మహిళ తీవ్ర చలి జ్వరంతో అపస్మారక స్థితి లొ బాధపడుతుందటం చూసి జనగామ బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు సలీం జ్యోతి నగర్ కు చెందిన పాస్టర్ డేవిడ్ సహాయంతో హుటాహుటిన 108 ను సంప్రదించి జిల్లా ఏరియా ఆసుపత్రి కు చికిత్స నిమిత్తం తరలిచారు, స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు పై ఆకు కూరలు అమ్ముకుంటు జీవనం సాగించే వృధ



మహిళ తీవ్ర అనారోగ్యం గురుంచి మీడియా వారికి విషయం తెలియచేసి తద్వారా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను విషయం తెలియచేసారు అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖకు మహిళ ను సత్వరంగా ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేసారు రోడ్డు పై కష్టాలలొ తమ జీవనం కొనసాగిస్తున్న ఇలాంటి చిరు వ్యాపారులను ఆదుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని మరియు కలెక్టర్ ను కోరారు

## గానుగు పహాడ్ చీటకోడూరు వడ్లకొండ బ్రిడ్జిలను నిర్మించాలని

కెజికెఎస్. జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య





**జనగామ,ఆగస్టు 11 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా జనగామ మండలంలోని చీటకోడూర్ వడ్లకొండ గానుగు పహాడ్ బ్రిడ్జి లు నిర్మించాలని సాధన సమితి అధ్యక్షులు యసారపు కర్ణాకర్ ఆధ్వర్యంలో 13వ రోజుల నుండి చేస్తున్న నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్న. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అనంతరం వారు మాట్లాడుతూ చిటకోడూరు బ్రిడ్జి నుండి చౌడారం మరిగడి రామచంద్రాపురం తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు జనగామ నుండి తరిగొప్పుల హుస్నాబాద్ వెళ్లే రూట్ లో వడ్లకొండ గానుగుపాడు బ్రిడ్జిలు నిర్మించాలని మరి వాహనాలు పోలేక ప్రజలు ఇబ్బందులు గురవు తున్నారు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి ఈ మూడు బ్రిడ్జిలను నిర్మించాలని కోరుతున్నాం. వారితోపాటు జిల్లా కమిటీ సభ్యులు బాల్నే ఉమాపతి గౌడ్, రంగు లోకనాథం ,పాల రాజు సాంబరాజు జంపి, దండబోయిన రమేష్ ,బిక్షపతి ,మచ్చు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలకు నులిపురుగుల మాత్రల పంపిని

**జనగామ,ఆగస్టు 11 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** గబ్బెటా సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గబ్బెట ఆరోగ్య కేంద్రం పరిధిలో పాఠశాలలు 3 ఆంగన్వాడి సెంటర్లు 5 లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్ వేయడం జరిగింది ఈ సందర్భంగా అన్ని మాత్రలను 1 నుండి 19 సంవత్సరాల లోపు బాలబాలికలందరికి మాత్రల పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు



నులిపురుగుల వారిని పదచ్యుతం చేయాలని ధినివలన కలిగె ప్రయోజనాలు పేగు పురుగుల నివారణ, శరీర బరువు పెరుగుదల ఆరోగ్యకరమైన జీర్ణక్రియ, రక్తహీనత తగ్గింపు, రోగనిరోధక శక్తి పెరుగుదల చర్మ తగ్గింపు, సమగ్ర ఆరోగ్యాభివృద్ధి గురించి ఎంఎల్హెచ్పి లావణ్య చెప్పడం జరిగింది ఇ కార్యక్రమములో ఏఎన్ఎం బి. ఎలిజబెత్ ఆశా వర్కర్లు పుష్ప ప్రణయ, స్వరూప, మైబు, యాకుబీ అంగన్వాడీ టీచర్లు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోనడం జరిగింది





సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# నాచారం దేవస్థానం డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం

**మేమంతా ఒక్కటే మా నినాదం కాంగ్రెస్ ః కప్పర భాను ప్రకాష్ రావు**



నాచారం దేవస్థానం డైరెక్టర్లు గా కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్ నాచారంలో ప్రమాణస్వీకారం నిర్వహించిన అనంతరం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని గజ్వేల్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని మేమంతా ఒక్కటే మా నినాదం కాంగ్రెస్ అని, అందరం కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు అలాగే నాచారం దేవస్థానం డైరెక్టర్లు కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్ మాట్లాడుతూ నాచారం ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం కలగడం సంతోషంగా ఉందని మాకు అవకాశం రావడానికి సహకరించిన టి పి సి సి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి నాచారం దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతుందని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇళు ,,,సన్నబియ్యం పంపిణీ,రైతులకు రుణమాఫీ ,రైతు భరోసా, ఉచిత కరెంట్,500 రూపాయలకి గ్యాస్, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆదరణ ఉందని ప్రతిపక్ష పార్టీలు మాటలకే పరిమితమయ్యారని,కాంగ్రెస్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జయల వేణు, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీ గౌడ్,నాయకులు రాజు,స్వామి,లింగం, అరికల స్వామి,శ్రీనివాస్,నిమ్మరాజు రవి తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట పట్టణంలో ఆర్టీసీ డ్రైవర్ ల ఓవర్ యాక్షన్ ..

**జమ్మికుంట పట్టణంలో తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం .**

**ఆర్టీసీ డ్రైవర్ల అతివేగం తో 3 బస్సులు పోటాపోటీ గా నడుపుతూ రోడ్డుపై పెద్ద విన్యాసాలు సృష్టించారు .**

**గతంలో ఆర్టీసీ డ్రైవర్ల అతివేగానికి చాల ప్రమాదాలు జరిగాయి .**

**ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బస్సు లో ప్రయాణించి గమ్యం చేరుకోకముందే బస్సును దిగిన ప్రయాణికులు .**

**హుజురాబాద్ డిపో మేనేజర్ ముగ్గురు డ్రైవర్స్ ను డిస్మిస్ చేయాలనీ ప్రయాణీకులం డిమాండ్ .**

**జరగరాని ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరు.**





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : అఖిల్ జమ్మికుంట పట్టణంలో ఆర్టీసీ బస్సులను ఇష్టానుసారంగా ట్రాఫిక్ నిబంధనలను పట్టించుకోకుండా అతివేగం తో రోడ్ల మీద వాహన దారులకు ఇబ్బందులు కలిగిస్తూ అతివేగంతో బస్సులో ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలను లెక్కచేయకుండా బస్సులను నడుపుతూ నిత్యం ప్రమాదాలు జరుగుటకు కారణం అవుతున్నారు . నేడు జమ్మికుంట నుంచి హుజురాబాద్ కు వెళ్లే రోడ్డులో జమ్మికుంట మోత్కులగూడెం చౌరస్తా నుంచి ఇందిరానగర్ వరకు హుజురాబాద్ డిపో కు చెందిన మూడు బస్సులు " టి ఎస్ 08 జెడ్ 0086 , టి ఎస్ 02 జెడ్ 0338 , ఏపీ 15 జెడ్ 0118 గల బస్సులు పోటీ పడుతూ హుజూరాబాద్ వేళ్ళు రోడ్డుపైన విన్యాసాలు చేస్తూ ప్రయాణికులకు రోడ్డు పై ప్రయాణిస్తున్న వాహన దారులకు మరియు బస్సు లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రాణ భయాన్ని సృష్టించారు . ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తమ గమ్యాన్ని చేరాక ముందే బస్సు ను దిగి తమ ప్రాణాలను కాపాడుకున్నామని ఊపిరి పీల్చుకున్నారు .ప్రయాణికులు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు లో ప్రయాణం సురక్షితమని బస్సు ల మీద పెద్ద పెద్ద అక్షరాలతో రాయడం కాదు డ్రైవర్ల అజాగ్రత్త అతివేగం వల్ల అన్యయంగా అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి . ఇలాంటి వారిపైనా హుజూరాబాద్ డిపో మానేజర్ తక్షణమే చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు . తక్షణమే ఆ బస్సులు నడిపిన డ్రైవర్లు ను డిస్మిస్ చేసి తెలంగాణ ఆర్టీసీ పై ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవాలని డిపో మానేజర్ కు తెలిపారు.

# టౌన్ ప్లానింగ్ అధికారి పై ప్రజావాణి లో ఫిర్యాదు.


**హుజురాబాద్ పట్టణంలో పుట్ట గొడుగుల్లా అక్రమ,అనుమతులు లేని నిర్మాణాలు.**

**సెట్ బ్యాక్ తీసుకోకుండా వందల నిర్మాణాలు .**

**ప్రభుత్వ ఆదాయానికి గండి చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి.**

**ఫిర్యాదు కు స్పందించి విచారణ కు ఆదేశించిన అదనపు కలెక్టర్ .**





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : అఖిల్ హుజురాబాద్ పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే కి ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తమ ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా మరియు సెట్ బ్యాక్ తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మరియు కొన్ని నిర్మాణాలు పురపాలక సంఘం నుండి అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా కొద్ది స్థలానికి అనుమతులు పొంది తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు గడిచిన సంవత్సర కాలంగా యదేచ్ఛగా పుట్ట గొడుగుల్లా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు అని ఇట్టి విషయమై పురపాలక సంఘం హుజరాబాద్ కమిషనర్ కి సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని మున్సిపల్ అధికారుల తీరు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తోంది తెలిపారు ఈ క్రమంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా తప్పకుండా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఈ విషయం పై విచారణ జరపాలని మున్సిపల్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకునేంత వరకు ఉన్నత అధికారులకు సంబంధిత మంత్రి కి ఫిర్యాదు చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# కేటీఆర్ పై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం:

**బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ యూత్ అధ్యక్షులు సుంకపాక మనోజ్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం రాజన్న సిరిసిల్ల (ఆగస్టు 11) :** కేటీఆర్ పై బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని, బీజేపీ-కాంగ్రెస్ పార్టీ లు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని సిరిసిల్ల పట్టణ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ, అధికారం లో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడం మానేసి, ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్ ను విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రతి గ్రామంలో చూపిస్తామని మనోజ్ కుమార్ సవాల్ విసిరారు. అదే సమయంలో, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కనీసం ప్రతి మండలంలో అయినా చేసిన అభివృద్ధి ఏమిటో చూపించే దమ్ము బీజేపీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు, అంతే కాకుండా బండి సంజయ్ తనను తాను పెద్ద నాయకుడిగా భావించుకుంటున్నారని, రాష్ట్ర రాజకీయాలను మార్చే శక్తి ఆయనకు లేదని అన్నారు. బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం కేటీఆర్‌కు లేదని అన్నారు. దేవుడి పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం మానేసి, ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో పోరాడాలని బండి సంజయ్‌ను డిమాండ్ చేశారు. కరీంనగర్ లో ఎనిమిది సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న ఫ్లైఓవర్ ను బండి సంజయ్ పూర్తి చేయలేదని, ఇది మన దురదృష్టకరమని ఆయన అన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు తీసుకురాకుండా, ప్రమాణాలు చేయడం గురించి మాట్లాడటం కేంద్ర మంత్రికి తగదని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మెట్ట రాజు, కత్తెర వరుణ్ కుమార్, బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు షేక్ సికిందర్, వడ్లూరి సాయి సూర్య, జోయేల్, వడ్లూరి వేణు, ఆరుట్ల శరన్ తదితరులు పాల్గొన్నారు."



# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ, ఆహ్వానం

**శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు టౌన్ సీఐ కరుణాకర్ కు ఆహ్వానం**




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : అఖిల్ హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేది వరకు శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అనంతరం 19వ తేదీ మంగళవారం రోజున ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆవిష్కరించడం జరిగినది. కమిటీ నిర్వాహకులు సభ్యులు అందరూ కలసి వారిని ముఖ్య అతిథిలుగా రావాల్సిందిగా కోరారు. అనంతరం రమ్మని ఆహ్వానించడం ఆహ్వాన పత్రికల అందించి ఆ హ్వానం పలకడం జరిగిందనీ వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి,సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక, పాల్గొన్నారు.

# జమ్మికుంట ఎక్సైజ్ సీఐ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్.( ప్రజా పంథా) పిడిఎస్యు జిల్లా కమిటీ**

**కమిషన్లు ఫుల్ చర్యలు నిల్**

**సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా ) పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ : అఖిల్ జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక మండలాలలో ఉన్న వైన్ షాప్ లో నుండి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాప్ లు లైసెన్స్ రద్దు చేయాలని బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎక్సైజ్ అధికారులు. బిర్యాని సెంటర్లలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో, హొటల్లో కిరాణా షాప్ లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న గ్రామాలలో ఉన్న బెల్టు షాపులలో ఏరులై పారుతున్న మద్యం పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేసి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధించిన ఎక్సైజ్ అధికారాలు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పైన శాఖ పరమైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధీరజ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు




**మణుగూరు, ఆగష్టు 11 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించినటువంటి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నులి పురుగులు పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. పేగులలో జీవించే పరాణ జీవులు నులి పురుగులు. నిత్యం తగినంత పోషక ఆహారం భుజించిన ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలు పోషక ఆహార లోపం రక్తహీనత, ఆకలి వేయకపోవడం, కడుపునొప్పి, వికారం వాంతులు, విరోచనాలు బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే నులిపురుగుల ప్రభావం అని అనుమానించాలి. 11/08 తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం అని ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ నేషనల్ హెల్త్ మిషన్ ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది అని తెలిపారు. కావున పిల్లలకు నులి పురుగుల సమస్యలను ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తిస్థాయిలో పిల్లలందరికీ టాబ్లెట్స్ అందించాలని కోరిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు మెడికల్ ఆఫీసర్ నిశాంత్ జెడ్ పి ఎస్ హెచ్ ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు మండల నాయకులు గాండ్ల సురేష్, రహీం, పాల్వంచ రాములు, మహిళా నాయకులు ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం..







**ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**అన్నలా చీర, ఆత్మీయులా సారె పెట్టి..**

**ఇందిరమ్మ తొలి ఇంటిని లబ్ధిదారుకు అందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**హిందూ సంప్రదాయ వేడుకలతో గృహప్రవేశం..**

**శంకరన్న సేవా మరువలేనంటున్న స్వరూప..**

**అర్హులందరికీ త్వరలోనే ఇల్లు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ..**

**సంప్రదాయంగా.. సందడిగా ఇందిరమ్మ తొలి ఇంటి ప్రారంభోత్సవం**

**షాద్ నగర్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో పదివేలకు పైగా ఇంద్ర మహిళలను కట్టిస్తా**

**హాజిపల్లిలో అట్టహాసంగా ఇందిరమ్మ గృహప్రవేశం..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** నాయకుడిగా ముందుకు నడిచి ఓ మహిళకు ఇంటిని కట్టించాడు.. అన్నయ్యలా ఇంటికి వెళ్లి చీర, సారె పెట్టి సంప్రదాయంగా గృహప్రవేశాన్ని నిర్వహించాడు. ఆ ఇంటికి, ఆ ఊరికి ఆనందాలు పరిచాడు.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గంలో తొలి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో లబ్ధిదారు స్వరూప ఇంటిని మంజూరైన మూడు నెలల్లో పూర్తి చేశారు. సోమవారం సంప్రదాయ పద్ధతిలో ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కృష్ణారెడ్డి, హాజిపల్లి దర్శన్ తదితర నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఒంటరి మహిళ లబ్ధిదారు స్వరూప స్పందిస్తూ ఇందిరమ్మ ఇంటిని తొలిసారిగా పొందడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యేగా శంకరన్న చేసిన ఈ మేలును ఎప్పటికీ మర్చిపోమని ఆమె స్పష్టం చేశారు. ఇల్లు కట్టి ఇవ్వడమే కాకుండా స్వయంగా ఆయన వచ్చి మా కూతురు అల్లుళ్ళతో కలిసి గృహప్రవేశంలో పాలుపంచుకోవడం మాకు సంప్రదాయబద్ధంగా మా పిల్లలకు నాకు బట్టలు పెట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు.

**త్వరలో అందరికీ ఇండ్లు: ఎమ్మెల్యే**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇల్లు అందిస్తుందని, ఇప్పటికే మంజూరైన వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గృహప్రవేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హత గల ప్రతి ఒక్కరికి అందజేయాలన్న సంకల్పంతో నడిచామని, ఆదర్శ గ్రామమైన హాజీపల్లిలో గ్రామ నాయకుడు సింగారం దర్శన్ కృషితో అర్హులైన వారికి మంజూరు చేశామని తెలిపారు.గతంలో నాయకులు దళితుల భూములను సైతం లాక్కొని వాళ్లకు ఇల్లు లేకుండా చేశారని ఆరోపించారు.పదేళ్లు దోపిడీకి గురైన తెలంగాణలో కూడు గూడు నీడ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఇందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లకు రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారు స్వరూప రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చక్కగా ఇల్లు కట్టుకుందని, ఈరోజు కుటుంబ సభ్యులందరికీ గృహప్రవేశం చేయిస్తుందని అభినందించారు. ఇంటి నిర్మాణం విషయంలోనూ ఎప్పటికప్పుడు డబ్బులు అందించి అధికారులు చేసిన కృషి అభినందనీయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 5 వేల ఇండ్లు నిర్మాణం జరుగుతున్నాయని, షాద్ నగర్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం అంటూ ఎక్కడా లేదని, అందుకే ఈ పథకానికి కూడా ఇందిరమ్మ పేరే నవకరణం చేయడం జరిగిందని అన్నారు. హిందూ సాంప్రదాయ విధానాల ప్రకారమే గృహప్రవేశం నిర్వహించి ఆమె కుటుంబ సభ్యులందరికీ బట్టలు పెట్టడం జరిగిందని అన్నారు. నేను అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతుంది, ఇంకా మూడు సంవత్సరాల ఐదు నెలలు నేను అధికారంలో ఉంటాను.. అప్పటిలోగా కనీసం 15 వేల ఇండ్లను నియోజకవర్గంలో కట్టించడం నా లక్ష్యమని పేర్కొన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ వాటిని పరిష్కరించేలా సహకరిస్తున్న పాత్రికేయులకు ఆయన అభినందనలు తెలిపారు. మాయమాటలు చెప్పే నాయకులు చాలామంది తప్పుదారి పట్టిస్తుంటారని, అలాంటి వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇల్లు కట్టుకొని తనకు దావత్ ఇచ్చిన లబ్ధిదారు స్వరూపకు అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బన్సీలాల్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, ఆగిరి రవికుమార్ గుప్తా, మధురాపురం శ్రీనివాస్, బాబా, సత్తయ్య, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# ఖని బస్టాండ్ లో సీట్ల కోసం ప్రయాణికులు తోపులాట

**ప్రయాణికులకు సరిపడా బస్సులు ను నడిపించాలి**

**ప్రయాణికులకు తప్పని తిప్పలు**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 11** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్టాండ్ ప్రాంగణం లో ప్రయాణికులతో బస్టాండ్ అంత కిక్కిరిసి పోయింది మూడు రోజులు సెలవు లు రావడం తో సోమవారం తమ సొంత ఊర్లల్లోకి తిరిగి వెళ్లడానికి సిద్ధమయ్యారు గోదావరిఖని నుంచి మంచిర్యాల మందమర్రి మీదుగా బెల్లంపల్లి కి వెళ్లే బస్సులు ఎక్కువగా లేకపోవడంతో వచ్చిన బస్సులు కు ఎదురు వెళ్ళి సీట్ల కోసం ఖర్చిపు లు బ్యాగుల వేస్తు సీట్ల కోసం తోపులాట చేసుకుంటున్నారు ప్రయాణికుల గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది ప్రయాణికులకు సరిపడా బస్సులు ను నడిపించాలని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# గంట్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో వస్తువులు ధ్వంసం చేసిన పోకిరి గాళ్లు..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఫరూఖ్ నగర్ మండల పరిధిలో గంట్లవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కొంతమంది పోకిరి గాళ్ళు మళ్లీ టార్గెట్ చేశారు. శనివారం, ఆదివారం సెలవులు కావడంతో ఆదివారం రాత్రి పాఠశాల తాళం పగులగొట్టి ఫ్యాన్లు విరగొట్టి నట్లు తెలుస్తోంది. గత నెల రోజుల క్రితం కూడా ఇదే తరహాలో ఫ్యాన్లు, కిటికీలు, పాఠశాల రికార్డులు ధ్వంసం చేసిన ఘటన గ్రామంలో ఆగ్రహానికి దారితీసింది. గ్రామ పెద్దలు, విద్యావంతులు ఈసారి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. విద్యాసంస్థలపై ఇలాంటి దుర్మార్గపు చర్యలు అంగీకారయోగ్యం కాదని గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా సంబంధిత అధికారులు, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని నిందితులకు కఠిన శిక్ష విధించాలని తల్లిదండ్రులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు...

# చదువుతో పాటే ఆరోగ్యం అవసరం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఫరూఖ్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రలు వేసిన ఎమ్మెల్యే శంకర్**

**షాద్ నగర్ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** చదువుతో పాటే ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఆరోగ్యం బాగుంటేనే మంచి చదువులు అబ్బుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ లోని ప్రభుత్వ హైస్కూల్లో షాద్ నగర్ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ స్వయంగా విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నులి పురుగులతో ఒక్కొక్కసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయనీ రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే సమస్యగా ఉంటాయన్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారనీ నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు.. ఇలా పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయన్నారు. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది రెండుసార్లు జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోందనీ సోమవారం ఆగస్టు 11న మాత్రలు వీడల్లో భాగంగా తాను మీ పాఠశాలకు వచ్చానని అన్నారు. ఈ మాత్రలు వేసుకొని వారికి 18న మాప్అప్ డేగా తప్పని సరిగా నులి పురుగుల మాత్రల పంపిణీకి చేయనున్నారనీ శంకర్ పేర్కొన్నారు.

**నులి పురుగులతో పిల్లల్లో రక్తహీనత**

**షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి**

పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే తల్లిదండ్రులకు సంతోషం. ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తతతో ఉండాలనీ షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోందనీ ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవతున్నారనీ అలాంటివారికి వైద్యారోగశాఖ ఆరోగ్య సూచనలు సలహాలు ఇస్తుందని పేర్కొన్నారు.



ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారనీ నులి పురుగులు, కొంకి పురుగులు, కోరడా పురుగులు, బద్దె పరుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు ఇలా మన పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, డంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూర్ బస్వం, శ్రీనునాయక్, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, సయ్యద్ ఖదీర్, హెల్త్ సూపర్వైజర్లు అమృత, సువర్ణ, స్వప్న, సుందరి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ విద్యార్థులకు స్వామీజీ వ్యక్తిత్వ వికాసం దేశ నిర్మాణం




**జనగామ,ఆగస్టు 11 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** విద్యార్థులు ఏకాగ్రతను పెంచుకోవాలి స్వామీ బోదమయానంద మహారాజ్ (చైర్మన్, రామకృష్ణ మఠం) ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏకశిల పబ్లిక్ స్కూల్ నందు మంగళంపల్లి రాజు అధ్యక్షతన విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం - దేశ నిర్మాణం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిధులుగా హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు బోదమయానంద మహారాజ్ స్వామీ వివేకానంద సేవాసమితి కో ఆర్డినేటర్ సూర్య ప్రకాష్, సోషల్ వాయిస్ ఫౌండేషన్ డైరెక్టర్ దేవి ప్రసాద్ పాల్గొనగా స్వామీజీ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతను, ఆత్మవిశ్వాసాన్ని , ధైర్యాన్ని, ఐక్యతను, నాయకత్వ పటిమను పెంపొందించుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు తుంగ కౌశిక్, నీలం శ్రీకాంత్, ఏకశిల పబ్లిక్ స్కూల్ ప్రతినిధులు రామక్రిష్ణ, రమేష్, చంద్రమౌళి మొదలగు వారు పాల్గొన్నారు సోషల్ వాయిస్ ఫౌండేషన్

# గ్యాస్ స్టవ్ సిలిండర్ల రిపేరు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

**గ్యాస్ స్టవ్ లు సిలిండర్లా రిపేర్ షాప్ యజమానుల బైండోవర్**

**గ్యాస్ రీఫిలింగ్ చేయడం చట్టరీత్యా నేరం**

**గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**సామాన్యుడి అస్త్రంన్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు 11** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మి నగర్ లో కొంతమంది గ్యాస్ స్టవ్ల సిలిండర్ల రిపేరు పేరుతో షాప్ లలో పెద్ద గ్యాస్ సిలెండర్ నుండి చిన్న సిలెండర్ లలో గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్నారు అని సమాచారం మేరకు ప్రజా భద్రత చర్యలలో భాగంగా గోదావరిఖని లక్ష్మి నగర్ లోని అన్ని గ్యాస్ స్టవ్, సిలెండర్ వస్తావులకు సంబంధించిన షాపులని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కొంతమంది షాపు యజమానులు కొంతమంది వ్యక్తులు అక్రమార్జనకు అలవాటు పడి చట్ట విరుద్ధంగా పెద్ద సిలిండర్ లను గ్యాస్ రిపేర్ షాపు యజమానులకు అమ్మడం అట్టి గ్యాస్ ను షాప్ యజమానులు చిన్న సిలిండర్లలోకి ఎలక్ట్రిక్ డిసి మోటార్ల ద్వారా పైపులు బిగించి కార్లలో గ్యాస్ రీఫిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలా గ్యాస్ నింపే క్రమంలో కొద్దిరోజుల క్రితం గ్యాస్ల సిలిండర్ నుండి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారని కొంతమంది వెంటనే స్పందించడం వల్ల మంటలు ఆర్పగలిగారని లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది అన్నారు చట్ట విరుద్ధంగా సిలిండర్ ల నుంచి గ్యాస్ రీఫిలింగ్ చేయడం నేరం వాళ్ళకి సిలెండర్ లు అమ్మి సహకరించిన వాళ్ళు కూడా నేరస్తులుగా పరిగణించబడతారు. ప్రజలు నివాసం రద్దీగా ఉండే ప్రాంతాల్లో షాప్ లలో నింపి ఉన్న గ్యాస్ సిలెండర్స్ నిల్వ చేయడం ప్రమాదకరం. వాటిని గ్యాస్ గోదాం లలోనే ఉంచాలి. గ్యాస్ స్టవ్ సిలెండర్ షాప్ లలో రీఫిలింగ్ చేయడం అనేది ప్రమాదకరం. ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజా భద్రతకు జీవనానికి భంగం కలిగించే విధంగా భవిష్యత్తులో చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడకుండా ప్రవర్తించకూడదని ముందస్తు చర్యలలో భాగంగా గ్యాస్ స్టవ్ లు సిలిండర్లు రిపేరు చేసే యజమాలను అందులో పని చేసే వారిని బైన్డోవర్ చేయడం జరిగిందని సిఐ




ప్రకటన తెలిపారు.

# రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ



**సామాన్యుడి అస్త్రం, ఆగస్టు 11 గుండాల:-** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, ఎస్ కె ఎం పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను ఆనందిస్తూ నల్ల చట్టాలను రద్దు చేసినట్టు నటిస్తూ వెనక నుండి పెనుబారాన్ని మోపే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. ట్రంప్ వేస్తున్న మద్దతిస్తూ ఆ పన్నుల ద్వారా రైతులకు శనివారం పడుతున్న మోడీ ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందుకు ఈనెల 13వ తారీఖున జిల్లా కమిటీల పిలుపుల మేరకు. ప్రతి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆ పార్టీల అనుబంధం సంఘాల కార్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. అఖిలపక్ష నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. రైతు పక్షాన జరిగే ఈ కార్యక్రమానికి రైతాంగం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి నరేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, సిపిఐ సహాయ కార్యదర్శి గడ్డం శ్రీను, న్యూ డెమోక్రసీ నాయకులు వై వెంకన్న, మానాల ఉపేందర్, ఈసం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, మాస్ లైన్ నాయకులు తెల్లం రాజు, పునెం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

# 90 ఎంఎల్.. పాన్ పరాగాళ్ళు మాట్లాడితే ఎలా..?

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ "షాకింగ్ కామెంట్స్"**

**ఫరూఖ్ నగర్ హైస్కూల్ అభివృద్ధి పై సంచలన వ్యాఖ్యలు**

**అభివృద్ధిపై చర్చిద్దాం అంటే నేను రెడీ..**

**ఉచిత సలహాలు విమర్శలు వద్దు దమ్ముంటే అభివృద్ధి చేద్దాం రండి అంటూ సవాల్**

**మీడియా ముందు ఏవో ఫోజులు కొడితే ఫలితం ఉండదు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** అభివృద్ధిపై 90ఎంఎల్.. పాన్ పరాగాళ్ళు మాట్లాడితే ఎలా..? వాస్తవాలు తెలుసుకొని నాతో మాట్లాడితే నేను దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంటాను.. ఏది పడితే అది మీడియా ముందు మాట్లాడుతుండటం అది వారి అవివేకమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ షాకింగ్ కామెంట్స్ చేశారు. సోమవారం ఫరూఖ్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరై విద్యార్థుల సభలో మాట్లాడారు..ఈ సందర్భంగా హైస్కూల్ భవన దుస్థితిపై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడాల్సి వచ్చింది. ఆయన మాట్లాడుతూ 90 ఎంఎల్.. పాన్ పరాగ్గాళ్ళు అభివృద్ధిపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కొందరు నాయకులు రోడ్లు వేసి డబ్బులు దండుకొని ఆ తర్వాత అభివృద్ధిని పక్కకు జరిపారని అన్నారు. డబ్బులు ముఖ్యం కాదని విద్యార్థుల భవిష్యత్తు, ప్రాంత అభివృద్ధి ముఖ్యమని అన్నారు. ఫరూఖ్ నగర్ హైస్కూల్ అభివృద్ధి కోసం ఎవరు ఏం చేశారో తనకు తెలుసని అన్నారు. కొందరు గొప్ప గొప్ప మాటలు చెప్పి ఆపూట గడుపుకుంటారని ఈ హైస్కూల్ ఇంత దుస్థితికి కారణం ఎవరని ప్రశ్నించారు. పాఠశాల భవనాన్ని కూల్చి అభివృద్ధిని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మార్చిన 90 ఎంఎల్.. పాన్ పరాగ్గాళ్ళు మీడియా ముందు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందు సరైన చర్చ పెడితే తాను స్పందిస్తానని అల్లరి చిల్లరిగాళ్ళ మాటలకు తానేమి స్పందించబోనని అన్నారు.పాఠశాల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, పాఠశాల భవనం, కాంపౌండ్ వాల్, పాఠశాలకు మంచి సీసీ రోడ్డు అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. తను కొంతమంది దాతల సహకారం, మరి సొంత డబ్బులతో కళాశాల నిర్మాణం చేపట్టానని ఇంకా మరెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని నాతో పోటీపడి ఎక్కడైనా విద్యార్థుల కోసం అయినాచోట కళాశాల



నిర్మించాలని, లేదా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే శంకర్ సవాల్ విసిరారు. ఉచితంగా సలహాలు ఇచ్చి విమర్శలు చేస్తే సరిపోదని సూచించారు. ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థులు అందరూ ఏకమై మంచి ఫర్నిచర్ క్రీడా సామాగ్రి అందజేసేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలు ఏనాడు హై స్కూల్ అభివృద్ధిని పట్టించుకున్న పాపన్న పోలేదని అన్నారు. ఈ సందర్భంగా వెదవలు పనికిమాలిన సన్యాసులు అంటూ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో కొందరి తీరుపై ధ్వజమెత్తారు. పాఠశాల దుస్థితి గురించి అధ్యాపకులు తన వద్దకు గోడు వెళ్ళబోసుకుంటే ఈ పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఆదర్శవంతమైన పాఠశాలగా దీనిని నిర్మించేందుకు తన సిద్ధంగా ఉన్నానని తన కార్యకర్తలు నాయకులు పూర్వ విద్యార్థులు ముందుకు వస్తున్నారని ప్రకటించారు..

# సింగరేణి ప్రైవేట్ దుర్గా ఓబీ కంపెనీలో ప్రమాదం

**బ్రేకులు ఫెయిల్ అయ్యి డంపరు బోల్తా**

**దుర్గా ఓబీ కంపెనీలో ఎన్ని ప్రమాదాలు జరిగిన రక్షణ చర్యలు శూన్యం**

**గాల్లో కార్మికుల ప్రాణలు పట్టించుకునే నాదుడెవ్వరు?**

**గడిచిన నెల రోజుల్లో వరసగా ఇది నాలుగో ప్రమాదం**

**మణుగూరు, ఆగష్టు 11 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండలం సింగరేణి ఏరియా ఓసిలో పనిచేస్తున్న దుర్గా ఓబీ కంపెనీలో సోమవారం డంపర్ వాహనం లోడుతో వెళ్తూ బ్రేకులు ఫెయిల్ కావడంతో ప్రమాదానికి గురి అయినది ఈ ప్రమాదంలో డంపర్ ఆపరేటర్ దినేష్ కుమార్ కు గాయాలయ్యాయి. దినేష్ కుమార్ ను స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ కి తరలించారు. గత నెల క్రితమే భారీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు వాళ్ల పరిస్థితి ఎలా ఉందో తెలియక ముందే మరో ప్రమాదం సంభవించడం కంపెనీలోని భద్రతా ప్రమాణాలు ఎలా ఉన్నాయో అర్థమవుతుంది ఇంత జరిగినా ఈ కంపెనీపై సింగరేణి అధికారులు గానీ రాజకీయ నాయకులు గాని చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సింగరేణి అధికారులు ప్రైవేట్ దుర్గా ఓబి కంపెనీ కొమ్మక్కై ఫిట్నెస్ అధికారులు కంపెనీలోని వాహనాలను చూసి చూడనట్టు వదిలేయడంతో కార్మికులు బలవుతున్నారు. గడచిన నెల రోజుల్లో ఇది నాలుగవ ప్రమాదం అయినా దుర్గా ఓబి కంపెనీపై ఎటువంటి చర్యలుగానే సింగరేణి భద్రత అధికారులు గానీ దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యంగా ఉంది. అధిక ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ దుర్గ ఓబి కంపెనీ పై ఉన్న ప్రేమ దుర్గా ఓబీ కంపెనీ కార్మికులపై ఎటువంటి జాలి లేకపోవడం బాధాకరం. కంపెనీలో రక్షణ ప్రమాణాలు పాటించడం లేదని, అందువలన గతంలో అనేక ప్రమాదాలు ఓసి4 లోని దుర్గా కంపెనీలోనే జరిగాయని కార్మికులు



అంటున్నారు. ఎన్ని సంఘటనలు జరిగినా దుర్గా కంపెనీ యజమాన్యం బయటకు రానివ్వకుండా కార్మికులు ఎవరైనా బయట తెలియపరిచిన ఉద్యోగంలో నుంచి తొలగిస్తామని బెదిరించి కార్మికులందరినీ దుర్గా కంపెనీ యాజమాన్యం తన చెప్పు చేతల్లో ఉంచుకుంది. సింగరేణి యాజమాన్యం దుర్గ కంపెనీ యాజమాన్యం ఒక్కటే అవ్వడంతో కార్మికులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని చెప్పుతున్నారు.

# మణుగూరు నుండి బయ్యారం వరకు రోడ్డు పునర్నిర్మించాలి

**గుంతల మయంగా మణుగూరు నుంచి బయ్యారం క్రాస్ రోడ్డు రహదారి**

**ప్రయాణికుల అవసరాలు దృష్టి కొత్త రహదారి నిర్మించాలి**

**ప్రత్యేకంగా రాబోయే రోజుల్లో మేడారం జాతర మరియు గొదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే పునర్నిర్మించి, సరైన వెడల్పు చేయాలి**

**కలెక్టరేట్లో వినతి పత్రం సమర్పించిన మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ**

**మణుగూరు, ఆగష్టు 11 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు నుండి బిటిపిఎస్ బయ్యారం ఎక్స్ రోడ్డు వరకు కొత్త బీటీ రోడ్ తక్షణమే నిర్మించాలనీ, మణుగూరు మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ కలెక్టరేట్లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మణుగూరు సురక్షా బస్టాండ్ నుండి బిటిపిఎస్, బయ్యారం ఎక్స్ రోడ్డు వరకు ఉన్న రహదారి అత్యంత దారుణ స్థితిలో ఉందని, వెంటనే కొత్త బ్లాక్ టాప్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ రహదారి పినపాక, కరకగూడెం, గుండాల, తాడ్వాయి, ములుగు, ఏటూరునాగారం వంటి ప్రాంతాలకు వెళ్ళే ప్రజలకు ప్రాణాధారంగా ఉన్నప్పటికీ, భారీ గుంతలు, వర్షపు నీటితో మునిగిపోవడం, డ్రైనేజీ లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణనష్టం కూడా జరుగుతుందని వివరించారు. అత్యవసర వాహనాలు, అంబులెన్సులు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, రైతులు, కూలీలు, పండుగ సందర్భాల్లో యాత్రికులు ఈ రహదారిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారని, కానీ దయనీయమైన పరిస్థితుల వల్ల ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా రాబోయే రోజుల్లో మేడారం జాతర మరియు గోదావరి పుష్కరాలు దృష్ట్యా, ఈ రహదారి తక్షణమే పునర్నిర్మించి, సరైన వెడల్పు, డ్రైనేజీ సదుపాయాలతో, శాశ్వత ప్రణాళికలో పూర్తి చేయాలని, ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రక్షణ ఏర్పాట్లు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఇది కేవలం రహదారి సమస్య కాదు, గ్రామీణ మరియు




గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు, భద్రత, గౌరవం గురించి. మణుగూరు ప్రజలు ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్నారన్నారు. ఈసారి అయినా ప్రభుత్వము ప్రజల రోడ్డు భద్రత అవసరాలను నెరవేర్చాలనీ పాల్వంచ దుర్గ పేర్కొన్నారు.

# ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీ ఎన్నిక

**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 11 గుండాల:-**లిగుండాల మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది, అధ్యక్షులు పెండేకట్ల మహేందర్ అధ్యక్షతన ఈ యొక్క సమావేశాన్ని కి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాసు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల విద్య ఉద్యోగ నిరుద్యోగ వ్యవస్థను మెరుగుపరచడం కోసం జీవో ఎంఎస్ నెంబర్ 3 తో పాటు 31 జీవోలు అయినటువంటి అంగన్వాడి, మెడికల్, ఫారెస్ట్, ఆశ వర్కర్, డ్రైవర్, పోలీస్ కానిస్టేబుల్ ఆర్టికల్చర్ మొదలగు జీవాల్ని కలుపుకొని ప్రత్యేక చట్టం తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ ఆదివాసులకు 100% రిజర్వేషన్తో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ చిన్న ప్రాంతమైన ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగాలను గిరిజనేతరాల కు కల్పించడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు నిర్వీర్యం కావడమే కాకుండా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నదని వారు ఆవేదన చెందినారు. ఏజెన్సీ ప్రాంతంలోని జీవో ఎంఎస్ నెంబర్ 3నీ చట్టం చేయాలని ప్రతి గూడెం



నుండి ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్టు ఈ సందర్భంగా వారు తెలిపినారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విజ్ఞప్తులు చేసినా కూడా ఈ జీవో ఎంఎస్ నెంబర్ 3ను చట్టం చేయడానికి ముందుకు రాకపోవడంతో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ పూనుకున్నదని వారన్నారు త్వరలోనే ఏజెన్సీ ప్రాంతంలోనే జీవో నెంబర్ 3 తో పాటు 30 జీవులను కలిపి చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ కార్యచరణ ప్రకటిస్తున్నట్టు ఈ సందర్భంగా వారు తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో. గుండాల మండల. ఉపాధ్యక్షుడు ఈసం. లిపిన్. మొక్కటి. ప్రశాంత్. జాయింట్ సెక్రెటరీ తెల్లం కిరణ్. జనరల్ సెక్రెటరీ కల్తీ.లక్ష్మణ్. ఈసం. శివాజీ. అరెం. శేఖర్. కొట్టెం అశోక్. గొగ్గల సందీప్. అరెం. సందీప్. పెండకట్ల నాగరాజు (సోషల్ యాక్టివిస్ట్) తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం ముందు మినరల్ వాటర్ యజమాని నిరసన

**సంవత్సరం నుండి వాటర్ బిల్లు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ**




**మణుగూరు, ఆగష్టు 11 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయంలో గత సంవత్సరం పాటు మినరల్ వాటర్ సరఫరా చేయించుకున్న ఆఫీస్ అధికారులు 30 వేల రూపాయల బిల్లు కట్టకుండా ఇబ్బందులు పెడుతున్నారని మినరల్ వాటర్ యజమాని ఆరోపిస్తున్నారు. సంవత్సరం పాటు బిల్ చెల్లించకపోవడంతో సరఫరా ఆపివేయడం జరిగింది. మున్సిపాలిటీ కమిషనర్ ను వాటర్ బిల్ అడుగుతే వాటర్ సరఫరా చేస్తేనే బిల్లు ఇస్తాను. లేకపోతే బిల్లు కట్టేదే లేదని మున్సిపల్ కమిషనర్ అన్నారని తెలిపాడు. బిల్లు సకాలంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిరసనకు దిగవలసి వచ్చిందని బాధితుడు పేర్కొన్నాడు.

## పేదలకు వరంలా మారిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్:

**– మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ అధినేత దశరథ్ నాయక్:**



**సామాన్యుడు అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం (రావిచెడు) : కడ్తాల్ మండల పరిధిలోని రావిచెడు గ్రామ పంచాయతీలో చన్నమోని యశోద అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి యశోద కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ఎలాంటి లోటు లేకుండా చూసుకునేందుకు మేము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అలాగే వారి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయలను ఆర్థిక సాయం గా అందించారు. ఎప్పటికైనా నిరుపేదలకు తన ట్రస్టు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ ప్రియ,రమేష్ మాజీ సర్పంచ్ భారతమ్మ, విట్టలయ్య, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్,మాజీ వార్డు సభ్యులు మహేష్, పవన్ నాయకులు రామ్ రెడ్డి, కృష్ణయ్య, రమేష్. డాక్టర్ శ్రీను.పారేశా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఆలమూరు మండలం.-/భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలనీ ఆలమూరు ఎంపిడివో ఏ.రాజు, తహసిల్దార్ కె.జె.ప్రకాశ్ బాబు పురజనులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు మండల పరిషత్ కార్యాలయం నుండి వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీని వినాయకుడు గుడి మీదుగా 50 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగ, వందేమాతరం అంటు నినాదాలతో మండల పరిషత్ కార్యాలయం వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తిని ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని ఈనెల 3 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా ప్రతి పౌరుడిలో దేశం పట్ల ప్రేమ, గౌరవం,దేశభక్తి భావనలను పెంపొందించాలన్నారు. అలాగే కుటమి నాయకులు మాట్లాడుతూ జాతీయ జెండాతో మనకున్న సంబంధాన్ని కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, దానిని వ్యక్తిగతమైన, హృదయ పూర్వకమైన అనుబంధంగా మార్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించా లన్నారు. అలాగే ప్రభుత్వ పోస్టాఫీసుల ద్వారా, ఇతర మార్గాల ద్వారా జాతీయ జెండాలను అందుబాటులోకి తెస్తుందనీ ప్రజలు తమ ఇళ్లపై జెండాను ఎగురవేసి, ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలన్నారు. ఈ ప్రదర్శన వలన యువతకు విద్యార్థులకు దేశంపై భక్తి భావన కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. అసలు త్రివర్ణ పతాకాన్ని మనం ఎందుకు ఎగురవేసుకుంటున్నామో దాన్ని సాధించడానికి అంటే ఈ దేశానికి స్వాతంత్రాన్ని సాధించడానికి ఎంత మంది త్యాగధనులైన అమరవీరులు తమ ప్రాణాల్ని పణంగా పెట్టి బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమారో ఆ వీరులను ఈ గడ్డపై పుట్టిన ప్రతి బిడ్డ తెలుసుకొని అటువంటి దేశభక్తి కలిగి ఉండాలని లక్ష్యంతోనే ప్రతి సంవత్సరం ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రభుత్వ నిర్వహిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,ఈదల నల్లబాబు, సూరపురెడ్డి సత్య, అయినవిల్లి సత్తిబాబు గౌడ్,రామనూజల శేషగిరిరావు కేతా రాంబాబు స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డ్ మెంబర్లు, అధికారులు అంగన్వాడ ,ఫీల్డ్ అసిస్టెంట్స్, డ్వాక్రా మహిళలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం







**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :** రామ్ కీ ఫౌండేషన్ 19 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం విశాఖ ఫార్మాసిటీ హబ్ లో విశాఖ ఫార్మసిటీ సహకారంతో రోటరీ క్లబ్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ చైర్మెన్ కే. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అవసరమయ్యే మేరకు రక్తదాన కేంద్రంలలో రక్తం లభించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా లలో గర్భిణీ లు ప్రసవ సమయం లో రక్తం అందక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమస్య ను అధిగమించాలి అంటే ప్రతి ఒక్క పౌరుడు సంవత్సరానికి కనీసం మూడు సార్లు రక్త దానం చేయాలన్నారు. ఈ సందర్భం గా ప్రతి సంవత్సరం రక్తదాన కార్యక్రమం చేపడుతున్నందుకు రామ్ కీ ఫౌండేషన్ వారిని అభినందనందించారు . ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కే శ్రీకాంత్, విశాఖ ఫార్మసిటీ హెచ్ ఆర్ భరత్ కుమార్, రామ్ కీ ఫౌండేషన్ సిబ్బంది, విశాఖ ఫార్మాసిటీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ రక్తదాన శిబిరంలో 90 మంది పాల్గొని 81 మంది రక్తదానం చేశారు.

# బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తాం

**నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం తరపున చర్యలు..**

**వరకట్న వేధింపులతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ**



**కొండవరం(మొవ్వ):** వరకట్న వేధింపులకు బలైన పల్లికొండ శ్రీవిద్య ఆత్మకు శాంతి చేకూర్చేలా కుటుంబ సభ్యులకు పూర్తి న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ భరోసా ఇచ్చారు.ఇటీవల వరకట్న వేధింపులకు ఉయ్యూరులో అత్త వారింటి వద్ద ఈ నెల మూడవ తేదీన మరణించిన పల్లికొండ శ్రీవిద్య వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సోమవారం ఉదయం మొవ్వ మండలం, కొండవరం గ్రామంలో వారి గృహం వద్ద పరామర్శించి, జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపట్టి నిందితులకు కఠిన శిక్షపడేలా బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తమ కుమార్తె చనిపోయేంత పిరికిది కాదని, పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కోరారు.అనంతరం ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్ మీడియాతో మాట్లాడుతూ కొండవరం గ్రామానికి చెందిన పల్లికొండ నాగరాజు, శివ నందీశ్వరమ్మల 23 ఏళ్ల కుమార్తె వివాహం జరిగిన మూడు నెలలకే చనిపోవడం చాలా బాధాకరమన్నారు. భర్తతో పాటు అత్తింటి వారు అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించి మరణానికి గురిచేసిన వారిని క్షమించరాని తీవ్రమైన నేరంగా పేర్కొంటూ ప్రస్తుతం కేసుకు సంబంధించిన విచారణ పూర్తి కాగానే నిందితులకు కఠిన శిక్ష విధిస్తామన్నారు. విద్యార్థి దశలో ఎంతో ప్రతిభ కలిగి కృష్ణా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారు పతకం సాధించిన శ్రీవిద్య, ప్రైవేట్ కళాశాల నుంచి ఉద్యోగ అవకాశాన్ని పొందడంతో పాటు ఇటీవల రాసిన ఆర్ ఆర్ బి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తన సత్తా నిరూపించుకుందని, ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన ఆమె జీవితం విషాదకరంగా ముగియటం జీర్ణించుకోలేని సంఘటన అన్నారు. ఏ ఆడపిల్లకైనా పెళ్లి అనేది ఎన్నో ఆశలు, కలలతో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని, అయితే కాళ్ల పారాణి ఆరకముందే అత్తింటి వారి వరకట్న వేధింపులకు గురై విషాదంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై జాప్యం చేయకుండా పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారని, ప్రస్తుతం కేసు విచారణ కొనసాగుతోందని, దీనిని మరింత వేగవంతం చేసి బాధితురాలి కోరిక మేరకు నిందితులకు కఠిన శిక్షపడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మరి ఏ మహిళకు ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, అత్తింటి వారింట్లో ఆడపిల్లలకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలని, అందుకు రక్షణ కల్పించడానికి వన్ స్టాప్ సెంటర్లు, మహిళా పోలీస్ స్టేషన్, మహిళా కమిషన్ వంటివి అండగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆడపిల్లలు ఫిర్యాదు చేయడంలో సంకోచించవద్దని, సమస్యలను ఎదుర్కోవడంలో ధైర్యంగా ఉండాలని, సొంత కాళ్ళ మీద నిలబడేందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు.ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, డి.ఎస్.పి ధీరజ్ వినీల్, తహసిల్దార్ మస్తాన్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ తో పాటు ఉన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**



**హైదరాబాద్ :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. 18 బిసి సంఘాల సమావేశం జరిగింది. ప్రభుత్వం ఘర్షణ వైఖరితో కాకుండ ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లు పెంచే మార్గాలు ఆలోచించాలి.కేంద్రంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదు. దీ సంఘాలు, ప్రజాసంఘాలు చేయవలసిన కార్యక్రమం బీసీ రిజర్వేషన్లు సాదించాలంటే, పాసుకూలంగా కేంద్రంలో ఉండి అఖిలపక్షం తో అన్నీ రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించాలి - సాధించాలి. కేంద్రంలో ఘర్షణ వైఖరితో ఉండడం, కేంద్ర మంత్రులను విమర్శించడం లాంటి చర్యలు రిజర్వేషన్లు సాధించడానికి ఎలా సాధ్యం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ సాధించడానికి మార్గాలు పితకాలి ఘర్షణ వైఖరి కాదు. అవుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య ఎక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది.స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి యుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది.42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే భాధ్యత కాంగ్రెసుది. బిజెపి పై పెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాదించాలి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6, టి6, ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశాడు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది.ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. జీవో తీసి ముందుకు వెళ్ళాలి. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, సి. రాజేందర్, భూపేష్ సాగర్, రమాదేవి, నిఖిల్, ప్రవీణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## (సెలూన్ దుకాణాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్)



**(సామాన్యుడు అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు నాయీ బ్రాహ్మణ సోదరుల దుకాణాలకు 200 ల యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని చెప్పిన మాట ప్రకారం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాయీబ్రాహ్మణ సోదరుల దుకాణాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయటంతో హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ అశోక్ రెడ్డి ని శాలువాతో పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు తొండమళ్ళ బ్రహ్మయ్య, రావిపాటి నాగరాజు బోగోలు నారాయణ పసుపుల శివరాం ప్రసాద్, కాకర్ల రామేశ్వరరావు రాచర్ల శ్రీనివాసులు నిట్టూరి వెంకట్రావు, రాచర్ల కాసులు, తొండమళ్ళ శ్రీను జనార్దన్ చాకరిజాముల బ్రాహ్మయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు..

## మొల్లోడు కాలువలో రసాయనిక వ్యర్థ జలాలను తోడించాలి

. రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక** అనకాపల్లి జిల్లా పరవాడ : పరవాడ ఫార్మా సిటీలో శుద్ధిచేసి సముద్రానికి పంపించవలసిన వ్యర్థ రసాయనిక జలాలను సి ఈ టి పి నుండి నేరుగా మొల్లోడు కాలువలోకి విడుదల చేస్తున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మొల్లోడు కాలువలో వ్యర్థ రసాయనిక జలాలను ఆయన పరిశీలించారు. ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రాంకీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని అన్నారు. వెంటనే వ్యర్థ రసాయనిక జలాలను మొల్లోడు కాలువ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాంకీ యాజమాన్యం ల్యాండ్ ఫిల్ నిండిపోవడంతో ఘన వ్యర్థాలను కూడా కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ లో బహిరంగ ప్రదేశంలో వేయడం వలన ఈ ప్రాంతం భూగర్భ జలాల నాశనం అవడంతో పాటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని వెంటనే రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని తానం పక్కన అక్రమంగా చెరువు తవ్వకాలు చేసి వ్యర్థ జలాలు నిల్వ చేయడానికి ప్రయత్నించారని పరవాడ, భరిణికం, తానం,తాడి లంకెలపాలెంఈ బోనంగి, సాలాపువానిపాలెం చుట్టూ ఉన్న గ్రామాలు తీవ్ర కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయని గని శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు నడుస్తుందని ఒకవైపు కేసు నడుస్తున్న రాంకీ యాజమాన్యం బరితెగించి అక్రమాలకు చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం నేతలు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మంత్రి పదవి ముఖ్యం కాదు..

## అవినీతి రహిత పాలన అందించాలి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్ :** మంత్రి పదవి ఇస్తామన్న హామీని అధిష్టానం అమలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంత్రి పదవి హామీ వాస్తవమేనని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారన్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, తెలంగాణ సమాజ ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలని ఆశిస్తున్నాని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి సాయం చేస్తాం : భట్టి

**హైదరాబాద్:** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా సాయం అందిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. సివిల్స్ కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని అన్నారు. ప్రజాభవన్ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా చెక్కుల పంపిణీ చేశారు. సివిల్స్- 2025 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ అందజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్- 2024 విజేతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మీరు ముందుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. విజయవంతంగా రెండో సంవత్సరం ఈ పథకం అమలు చేస్తున్నామని, రూ. లక్ష చెక్కును అభ్యర్థులకు అందిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

అస్త్రం



# ఆ గెలుపు నాగ్ దే. టాలీవుడ్ చరిత్రలో తొలిసారి!

అక్కినేని నాగార్జున అకస్మాత్తుగా అన్ని సోషల్ మీడియా వేదికలపైనా వైరల్‌గా మారారు. దీనికి కారణం ఆయన తాజాగా నటించిన కూలీ సినిమా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా ఇప్పటికే టీజర్ లాంచ్ అయి సూపర్ డూపర్ హిట్ అంచనాలను అందుకుంది. మరీ ముఖ్యంగా ఈ టీజర్‌లో నాగార్జున లుక్ బాగా క్లిక్ అయింది. నాగార్జున తన సినీ జీవితంలో తొలిసారిగా విలన్ గా నటిస్తుండడం దక్షిణాది ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. అందుకు తగ్గట్టే నాగార్జున రోల్ అత్యంత స్టైలిష్‌గా తీర్చిదిద్దినట్టు తెలుస్తుండడం కూడా నాగ్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచేసింది. నిజానికి ఈ సినిమా లో విలన్ పాత్ర ను ఎంచుకోవడం పట్ల మొదట్లో నాగ్ ఫ్యాన్స్ కొంత ఇబ్బంది పడ్డారనేది నిర్వివాదం. అయితే తాజా అప్ డేట్స్‌తో వారిలో కూడా ఫుల్ జోష్ కనిపిస్తోంది. ప్రీ రిలీజ్ వేడుకలో నాగార్జున తన వయసులో సగం తగ్గిపోయినట్టు కనపడ్డారు. అంతేకాకుండా లోకేష్ కనగరాజ్ తన పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారని నాగ్ స్వయంగా చెప్పడం, తాను నాగార్జున అభిమానినని లోకేష్ అనడం... కూడా అభిమానుల్లో ఉత్సాహం నింపింది. ప్రీ రిలీజ్‌లో నాగ్ లుక్, ఆయన మాటలు ఆయన గురించి తలైవా రజనీ కాంత్ పొగడ్తలు... సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా టీజర్‌లో నాగార్జున తన హెయిర్‌ని కుడి చేత్తో వెనక్కి తోస్తున్న బిట్‌ను ఫ్యాన్స్ తెగ వైరల్ చేస్తున్నారు. ఏతావాతా కూలీ సినిమా విడుదలకు ముందే ఒక విషయం మాత్రం రూఢీ అయిపోతోంది. ఈ సినిమాలో నాగార్జున పాత్ర అనూహ్యంగా ఉండబోతోందని. రజనీకాంత్ లాంటి వీర మాస్ హీరోకి సమ ఉజ్జీగా ఆయన తెరపై విలన్ రోల్‌లో దుమ్మురేపనున్నారని. ఈ నేపధ్యంలో మరోసారి సీనియర్ హీరోల పాత్రల ఎంపిక ప్రస్తావనకు వస్తోంది. ప్రస్తుతం నాగార్జునతో పాటు ఆయన సమకాలీకులు ఒకనాటి అగ్ర హీరోలు ముగ్గురు ఇంకా ఫుల్ యాక్టివ్‌గా ఉన్న విషయం తెలిసిందే. అయితే వీరెవరూ సాహసించని రీతిలో నాగార్జున తన పాత్రల ఎంపికను అమాంతం మార్చుకుని ఈ విషయంలో అందర్నీ దాటేశారు. సీనియర్ హీరోల్లో నాగార్జున గ్లామర్‌తో పోటీపడే వారు ఎవరూ లేరనేది నిజం. అయినప్పటికీ వయసుకు తగ్గట్టుగా మార్పు చేర్పులు చేసుకుంటున్నారు. కుబేర సినిమాలో డీ గ్లామర్ రోల్ పోషించి, కూలీ లో ఏకంగా విలన్ పాత్రకు కూడా సై అనడం ద్వారా ఒక నటుడికి సినిమా కలెక్షన్లు, ఇమేజ్‌లు మాత్రమే కాదు వైవిధ్య భరిత పాత్రల్లో నటించానన్న తృప్తి కూడా చాలా అవసరమని చెప్పకనే చెప్పారు. నిన్నే పెళ్లాడుతా తో గ్రీకు వీరుడి ఇమేజ్ తెచ్చుకుని వెంటనే అన్నమయ్య లాంటి పాత్ర చేసిన నాటి దమ్మూ ధైర్యం, తెగువనే ఇప్పటికీ చూపిస్తున్నారు నాగార్జున. అందుకే.. టాలీవుడ్ చరిత్ర లో తొలిసారిగా... సినిమా విడుదల కాకముందే జనం మనసులు గెలిచిన విలన్ అనిపించుకుంటున్నారు.

# ఉబికే పరువాలతో కైపెక్కిస్తున్న తమన్నా భాటియా





# డేటింగ్ రూమర్స్‌పై మృణాల్ ఠాకుర్ క్లారిటీ

సినిమా ఇండస్ట్రీలో హీరోహీరోయిన్ల గురించి ఎప్పటికప్పుడు ఏదో ఒక రూమర్ వినిపిస్తూనే ఉంటుంది. కొన్నిసార్లు లైట్ తీసుకునేలా ఉంటాయి. కొన్నిసార్లు మాత్రం నిజమేనేమో అనిపిస్తాయి. కొన్నిరోజుల క్రితం అలా.. ధనుష్-మృణాల్ డేటింగ్‌లో ఉన్నారనే ఓ రూమర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకటి రెండు వీడియోలు కూడా వైరల్ కావడంతో ఇది నిజమేనని అందరూ అనుకున్నారు. అయితే ఈ డేటింగ్ పుకార్లకు బలం చేకూర్చేలా కొన్ని విషయాలు కనిపించాయి. ధనుష్ ప్రస్తుతం భార్య నుంచి విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంటున్నాడు. అలాంటిది మృణాల్.. రీసెంట్‌గా జరిగిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' ప్రీమియర్?లో ధనుష్‌తో చనువుగా కనిపించడం, అలానే ధనుష్ అక్కలు ఇద్దర్ని ఇన్ స్టాలో మృణాల్ ఫాలో అవుతుండటం లాంటివి చూసి డేటింగ్ నిజమని అందరూ భావించారు. ఇప్పుడు ఈ విషయమై స్వయంగా మృణాల్ ఠాకుర్ స్పందించింది. అసలేం జరిగిందో చెప్పుకొచ్చింది. 'ధనుష్ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే. ఈ రూమర్స్ గురించి నాకు కూడా తెలుసు. నిజం చెప్పాలంటే అవి చాలా ఫన్నీగా అనిపించాయి. 'సన్ ఆఫ్ సర్దార్ 2' ఈవెంట్‌కి ఆయన రావడాన్ని అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారు. ధనుష్-అజయ్ దేవగణ్ క్లోజ్ ఫ్రెండ్స్. అజయ్ పిలిస్తేనే ధనుష్.. ఆ కార్యక్రమానికి వచ్చాడు. మా ఇద్దరం కలిసి కనిపించినంత మాత్రాన మా మధ్య ఏదో జరుగుతున్నట్లు కాదు' అని మృణాల్ చెప్పుకొచ్చింది. సీరియల్స్ నుంచి సినిమా హీరోయిన్‌గా మారిన మృణాల్.. 'సీతారామం' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత 'హాయ్ నాన్న'తో మరో సక్సెస్ అందుకుంది. కానీ విజయ్ దేవరకొండతో చేసిన 'ఫ్యామిలీ స్టార్' ఫ్లాప్ అయింది. అప్పటినుంచి హిందీలోనే వరస సినిమాలు చేస్తోంది. కానీ అన్నీ ఫెయిల్ అవుతూ వస్తున్నాయి. లేటెస్ట్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' కూడా ఫ్లాప్ అయింది.








# టైగర్ ష్రాఫ్ 'బాఘీ 4' టీజర్ విడుదల

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బాఘీ 4'. ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఎ. హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియావాలా కథ, స్క్రీన్‌ప్లేను అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహారించాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'బాఘీ' ఫ్రాంచైజీలో రాబోతున్న నాలుగో చిత్రమిది. ఇందులో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తుండగా.. సోనమ్ బజ్వా, హర్నాజ్ సంధు ముఖ్య పాత్రల్లో నటించారు.

# భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

**హైదరాబాద్:** తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక, సోమవారం, మంగళవారం కూడా పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు.. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, మెదక్, వికారాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి.




**నేడు, రేపు భారీ వర్షాలు..**

సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడనున్నాయి. ఇక, ఆదివారం నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 11.05 సెంటీమీటర్లు, సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 8.93, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 7.28, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 6.70 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌తో పాటు నారాయణపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి జిల్లాల్లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి. మరోవైపు.. ఏపీలో రాబోయే రోజుల్లో వర్షాలు జోరందుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సోమ, మంగళవారాల్లో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. సోమ, మంగళవారాల్లో రాయలసీమలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే ఆస్కారం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ, వాయవ్య గాలుల ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పలుచోట్ల పిడుగులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడనున్న నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కవితది వ్యూహాత్మకమా...

**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ మహిళా నాయకురాలు, తెలంగాణ ఉద్యమ నాయకురాలు. గులాబీ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన మహిళా నేత. ప్రస్తుతం ఆ పార్టీ నుండే ఎమ్మెల్సీగా పని చేస్తున్నారు. అంతేకాకుండా, స్వయానా బీఆర్ఎస్ చీఫ్ కూతురుగా పార్టీలో గుర్తింపు పొందిన నేత. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయ పరిణామాలకు తగ్గట్టుగా తనదైన రాజకీయ భాష్యాన్ని తన చర్యల ద్వారా కవిత చెప్పకనే చెబుతున్నారు. సొంత పార్టీతోనే ఢీ అంటే ఢీ అనేలా సవాల్ విసురుతున్నారు. వ్యూహాత్మక కార్యాచరణతో గులాబీ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మద్యం కుంభకోణం ఆరోపణలతో జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కవిత తన సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడం, ఆ తర్వాత మీడియా సమావేశంలో తన లేఖను బయటపెట్టిన వారి పేర్లు వెల్లడి చేయాలని పార్టీని డిమాండ్ చేయడం తెలిసిందే. సమయం, సందర్భం చిక్కినప్పుడల్లా గులాబీ ముఖ్య నేతలపై కవిత రాజకీయ విమర్శలు చేస్తూనే ఉన్నారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని బహిరంగంగానే మీడియా ముందు కవిత తన ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. అంతటితో మౌనంగా ఉండని కవిత, తన ఆధ్వర్యంలో నడిచే తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా పలు చర్యలు చేపట్టారు. మరోవైపు, కాళేశ్వరం కమిషన్ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇందిరా పార్కు వద్ద ధర్నాకు దిగారు. బీఆర్ఎస్ పార్టీ చేయనిది తాను కేసీఆర్ కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించి, పార్టీకి, పార్టీ కార్యకర్తలకు తనదైన శైలిలో రాజకీయ సందేశం పంపారు. ఆ తర్వాత బీసీ ఉద్యమ కార్యాచరణను ఎత్తుకొని మరోసారి ఇందిరా పార్కు వద్ద ధర్నా చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అనుమతి లేకుండానే తాను ఆయా రాజకీయ పార్టీల నేతలను కలుసుకుని మద్దతు కోరడం విశేషం. ఈ చర్యలతోనే కవిత తన సొంత దారి తాను చూసుకుంటున్నానన్న సందేశం చెప్పకనే చెప్పారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు రాసిన లేఖ బయటపడిన నాటి నుండి కవిత తెలంగాణ భవన్ గడప తొక్కలేదు. అంతేకాదు, కేసీఆర్ నుండి కూడా ఎలాంటి ఆహ్వానం రాలేదు. చివరకు ఫాంహౌస్ నుండి కాళేశ్వరం కమిషన్ ఎదుటకు కేసీఆర్ బయలుదేరే సమయంలో కూడా కవిత దూరం దూరంగానే తండ్రిని ఫాలో అవ్వడం, మీడియాకు రిలీజ్ చేసిన దృశ్యాల్లో కనిపించడం విశేషం. అయితే అక్కడ ఏం జరిగిందన్నది మనం చెప్పలేం కానీ, రాజకీయ చతురుడైన కేసీఆర్ మీడియా ముందు ఏం చేసినా దానికి ఒక లెక్క ఉంటుందని, మీడియా ముందు ఎవరితో మాట్లాడినా, భుజం మీద చేయి వేసినా కూడా ఒక లెక్క ఉంటుందన్న విషయం గులాబీ పార్టీలో అందరికీ తెలిసిన విషయమే. అలాంటిది సొంత కూతురు, పార్టీలో సీనియర్ మహిళా నేత అయిన కవిత దూరంగా ఉండటం, కేసీఆర్ కూడా దూరంగా ఉన్నట్లు కనిపించడం కొట్టిపారేసే విషయం ఏమీ కాదు. ఇదిలా ఉంటే, కవిత ఇప్పటి వరకు చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో గులాబీ కండువా ఎక్కడా వేసుకోకపోవడం, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ ఈ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం గమనించాల్సిన మరో విషయం. కేసీఆర్ కోసం ఇందిరా పార్కు వద్ద చేసిన ధర్నాలోనూ తన సొంత సంస్థ అయిన తెలంగాణ జాగృతి కండువా కప్పుకొని పాల్గొన్నారు. ఆ తర్వాత బీసీ ఉద్యమంలోనూ తన కండువాతో పాటు, బీసీ ఉద్యమానికి సూచిక అయిన నీలి రంగు కండువా కప్పుకున్నారు. ఇక తాజాగా హెచ్ఎంఎస్ కార్మిక సంఘం నేతలతో జరిగిన సమావేశంలోనూ హెచ్ఎంఎస్ కండువా కప్పుకొని మీడియా ముందు కనిపించడం కూడా రాజకీయ సందేశంగానే చెప్పుకోవాలి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే కవిత గులాబీ కండువాను దూరం పెట్టిందని తెలుస్తోంది. ఇక తాజా విషయానికి వస్తే, బీఆర్ఎస్ పార్టీ తనను ఒంటరి చేస్తోందని చెబుతున్న కవిత అందుకు తగ్గట్టుగా తన రాజకీయం ఏంటో చూపిస్తున్నట్లుంది. తెలంగాణలో సింగరేణి కార్మికుల ప్రభావం ఎక్కువే. చాలా నియోజకవర్గాల్లో వీరి ప్రభావం కనిపిస్తుంది. బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఇటీవలి ఎన్నికల్లో ఓటమి తర్వాత టీజీబీకేఎస్ పదవి నుండి కవితను తప్పించారు. ఆ స్థానంలో కొద్ది రోజుల క్రితమే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పార్టీ నియమించింది. ఈ పరిణామానికి కవిత కూడా దూకుడుగా స్పందిస్తుండటం చూస్తే ఢీ అంటే ఢీ అని బీఆర్ఎస్ కు సవాల్ విసురుతున్నట్లు కనిపిస్తుంది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి సంస్థకు అనుబంధంగా కార్మిక విభాగాన్ని పటిష్టం చేశారు. కొత్త శాఖలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఏ పార్టీతో సంబంధం లేని హెచ్ఎంఎస్ కార్మిక సంఘంతో భేటీ అయి వారితో కలిసి పని చేయనున్నట్లు ప్రకటించారు. ఇది చూస్తుంటే రానున్న రోజుల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగితే సింగరేణితో సహా ఆయా పారిశ్రామిక సంస్థల్లో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల ఓటమికి కవిత పని చేయాల్సి ఉంటుందనడంలో సందేహం లేదు. ఇదే జరిగితే బీఆర్ఎస్ తో కవిత అమీ తుమీ తేల్చుకునేందుకు సిద్ధపడినట్లే. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ లో ఎలాంటి రాజకీయ మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉంటూ, పార్టీ అనుబంధ కార్మిక సంఘాలు ఉన్నా, మరో పోటీ కార్మిక సంఘంతో కవిత చేతులు కలపడం అనేది పార్టీ లక్ష్మణ రేఖ దాటినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది రాజకీయంగా బీఆర్ఎస్ ను బలహీనపరిచే చర్యగా అభివర్ణిస్తున్నారు. పార్టీని కాదని కవిత చేసిన ధర్నాలు ఒక ఎత్తయితే, మరో కార్మిక సంఘంతో కలిసి పని చేస్తానని చెప్పడం మరో ఎత్తు. ఇది నేరుగా పార్టీకి సవాల్ విసిరినట్లే అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ చర్యల ద్వారా తాను బలమైన నాయకురాలిని అన్న సంకేతాన్ని పార్టీ అధినేత కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పంపుతున్నట్లు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటి దాకా అటు కేసీఆర్ కానీ, కేటీఆర్ కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం, కవితపై క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడం లేదా ఈ అసమ్మతిని తగ్గించేలా పిలిచి మాట్లాడకపోవడం అనేది వ్యూహమా లేక ఇది దీర్ఘకాలికంగా పార్టీకి నష్టం చేస్తుందా అన్నది మాత్రం వేచి చూడాలి.



# గిరిజనులకు అంబేద్కర్ వర్సిటీ ఉచిత విద్య...

**హైదరాబాద్ :** కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించక పోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది. కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ కానుంది. డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది. యూనివర్సిటీ నినాదం "ఇటబీఇజీబితినీని జీబి ఎనీబీతీ టనీనీతీబబివజూ"కు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు. ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుముచెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. రాబోయే ఐదేళ్లలో కనీసం వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది.

# మహిళా మార్ట్.. బిజినెస్ భేష్!

-మొదటిపేజీ తరువాయి

మార్కెటింగ్ లేక, పెట్టుబడి కూడా రాక నిరాశకు లోనయ్యారు. ఇదే అదనుగా కొందరు వీరి నుంచి తక్కువ ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేసి హైదరాబాద్ వంటి నగరాల్లో అధిక ధరకు విక్రయించే వారు. ఈనేపథ్యంలో గత కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్.. మహిళామార్ట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రూ.30 లక్షల సెర్ప్ నిధులతో పాత భవనాన్ని ఆధునికీకరించి మహిళా మార్ట్ ఏర్పాటు చేయించడంతో వీరి వ్యాపారాలకు ఆదరణ లభిస్తోంది.

**15 రోజులకోసారి చెల్లింపులు**

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులు తమ ఉత్పత్తులను ఇక్కడికి తీసుకొస్తే.. వాటిని పరిశీలించి నాణ్యత ఆధారంగా ధర నిర్ణయిస్తారు. ఆపై మహిళా మార్ట్ స్టిక్కర్‌తో విక్రయాలు చేస్తున్నారు. ఈ లావాదేవీలకు సంబంధించిన సొమ్ము జిల్లా సమాఖ్య ఖాతాలోకి వెళ్తుంది. ప్రతీ 15 రోజులకోసారి లెక్కలు తీసి.. మండల సమాఖ్యలకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇచ్చేస్తారు. ఈ మహిళా మార్ట్‌లో ప్రస్తుతం 200కు పైగా ఉత్పత్తులను అమ్ముతున్నారు.

**వందలాది కుటుంబాలకు ఊతం..**

మహిళా మార్ట్ .. జిల్లాలోని వందలాది కుటుంబాలకు ఊతంగా మారింది. ఉత్పత్తులు నాణ్యంగా ఉన్నాయనే ప్రశంసలు వస్తుండటంతో మరిన్ని ఉత్పత్తులను అమ్మకానికి ఉంచాలని వినియోగదారులు కోరుతున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఈ మార్ట్‌లో ప్రతిరోజు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. జూన్ నెలలో రూ.8 లక్షలు, జూలైలో రూ.8.50 లక్షల అమ్మకాలు జరగడం విశేషం.

## 6 గ్యారంటీలతో దిగజారిన ఆర్థిక వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

బడ్జెట్ చూపించారు. కానీ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ముగిసే సమయానికి తెలంగాణకు ?10,583 కోట్ల ఆదాయ లోటు వచ్చింది. ఈ ప్రభుత్వం ఇప్పటికే రూ.20,266 కోట్లు అప్పుగా తీసుకుంది. ఇది వార్షిక లక్ష్యంలో 37.5 శాతం. మరోవైపు రాష్ట్రంలో పన్నేతర ఆదాయాలు తీవ్రమైన తగ్గుదలను సూచిస్తున్నాయి. రూ.2,26,720 కోట్ల బడ్జెట్‌లో కేవలం 3.37 శాతం మాత్రమే ఆదాయాన్ని సాధించారు. ఒక కొత్త రోడ్డు వేయకుండా, ఒక కొత్త ప్రాజెక్ట్ ప్రారంభించకుండా, విద్యార్థులకు మంచి భోజనం ఇవ్వకుండానే ఈ ప్రభుత్వం ఏకంగా రూ.20,266 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఖర్చు చేసిన డబ్బు ఎక్కడికి పోతోంది? ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా కుప్పకూలిపోవడానికి కారణం ఏంటి? తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని, గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ పరిస్థితిని ఎలా వివరించగలరు?. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు దీనికి వారి వద్ద ఉన్న పరిష్కారం ఏంటో స్పష్టంగా చెప్పగలరా?' అని కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నేతలను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై కేటీఆర్ పలుమార్లు విమర్శలు గుప్పించారు. ఢిల్లీకి నోట్ల మూటలు మోసేందుకు పదే పదే ఢిల్లీకి వెళ్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టులు చేపట్టకుండా, రైతులు, మహిళలకు హామీలు అమలు చేయకుండా పైసలు ఎక్కడికి పోతున్నాయి అని కేటీఆర్ ప్రశ్నించారు.

## దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

-మొదటిపేజీ తరువాయి

ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు సమాచారం.

# రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు

**నిజామాబాద్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు ఆదేశించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ముమ్మరం చేసింది. రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు సిద్ధమవుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లకు ఒక విడత, బోధన్‌కు మరో విడత పోలింగ్ జరిగే అవకాశం ఉంది. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలు, బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేశారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. స్థానిక సంస్థల పదవీకాలం పూర్తయ్యి దగ్గరదగ్గర ఏడాదిన్నర కావొస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహించలేదు. ఈ అంశంపై కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో.. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణ తప్పనిసరి అయ్యిందిఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ నిర్వహణకు సర్వం సిద్ధం చేసి రెడీగా ఉంది. నోటిఫికేషన్ రావడమే తరువాయి అంటున్నారు అధికారులు. అయితే త్వరలోనే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగున్నాయి. ఈ క్రమంలో సర్పంచి ఎన్నికలకు సంబంధించిన ఓ వార్త వినిపిస్తోంది. రెండు విడతల్లో సర్పంచి ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఆ వివరాలు..రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికల గురించి కీలక ప్రకటన చేసింది. గతంలో అనగా 2019 సర్పంచ్ ఎన్నికలు రెవెన్యూ డివిజన్ల వారీగా మూడు విడతలుగా జరిగేవి. కానీ ఈసారి రెండు విడతల్లోనే పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.